08–05–2020.

అమరావతి.

# కోవిడ్–19 నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్ జగన్ సమీక్ష

- అమరావతి:కోవిడ్–19 నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్ జగన్ సమీక్ష:
- వైద్య,ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిసహా, పలువురు అధికారులు హాజరు.
- మరింత సక్సెస్‌ఫుల్‌గా టెలి మెడిసిన్
- ఫోన్ చేసిన 24 గంటల్లోనే పూర్తి వైద్య సేవలు.
- పీహెచ్‌సీలలో తప్పనిసరిగా బైక్‌లు, థర్మో బ్యాగ్‌లువీలైనంత త్వరగా అందుబాటులో ఉంచాలి:
- సమీక్షలో ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ ఆదేశం
- కోవిడ్ కాకుండా కోవిడ్‌యేతర కేసులు ప్రతి రోజూ ఎన్ని వస్తున్నాయన్న దానిపై వివరాలు ఇవ్వాలని సీఎం ఆదేశం.
- డాక్టర్లు ప్రిస్కిప్షన్ ఇవ్వగానే 24 గంటల్లోగా మందులు అందేలా చూడాలని సీఎం పునరుద్ఘాటన
- దీని కోసం సిబ్బందికి బైకు, థర్మో బ్యాగు అందుబాటులో ఉంచాలన్న సీఎం
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బైకులను వీలైనంత త్వరగా అందుబాటులో ఉంచాలన్న సీఎం
- వెంటనే అవసరమైన బైకులు కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకు రావాలన్న సీఎం
- అదే విధంగా థర్మో బ్యాగులు కూడా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశం.

- కుటుంబ సర్వే ద్వారా గుర్తించిన వారందరికీ పరీక్షలు పూర్తి చేశామన్న అధికారులు
- పరిస్థితులను ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉండాలన్న సీఎం
- ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు కూడా దీంట్లో భాగమన్న సీఎం

**విదేశాల నుంచి వచ్చిన వారి క్వారంటైన్:**

- విదేశాల్లో చిక్కుకుపోయిన వారు దేశంలోకి రాక ప్రారంభమైందన్న అధికారులు
- గల్ఫ్ నుంచి కాకుండా యూకే, యూఎస్ నుంచి కూడా కొంత మంది వచ్చే అవకాశాలున్నాయన్న అధికారులు
- వారందరికీ క్వారంటైన్ ఫెసిలిటీస్ బాగా చేయాలన్న సీఎం
- ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న షెల్టర్లు, క్వారంటైన్ కేంద్రాలు బాగుండేలా చూడాలన్న సీఎం
- నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన క్వారంటైన్‌లో ఉన్న 75 వేలకు పైగా పడకలను ముందస్తుగా వినియోగించుకోవాలన్న సీఎం
- వాటి సంఖ్యను 1 లక్ష వరకూ పెంచాలన్న సీఎం
- 75 వేల క్వారంటైన్ పడకలు వినియోగించినా, మిగిలినవి స్పేర్‌లో ఉంచాలని, వాటన్నింటిలో ఏ లోటు లేకుండా సదుపాయాలు కల్పించాలన్న సీఎం.
- క్వారంటైన్‌లలో సదుపాయాలను మెరుగుపర్చడంపై దృష్టి పెట్టాలన్న సీఎం.

**వ్యవసాయంపై సమీక్ష:**

- 10 వేల టన్నుల బత్తాయిల కొనుగోలుకు రెడీగా ఉండాలి
- రిటైల్ అమ్మకాల్లో ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇవ్వాలన్న అధికారుల సూచనకు సీఎం అంగీకారం.

- పసుపు, మొక్కజొన్నకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తుండగా, పక్క రాష్ట్రాలలో ధరలు అమలు చేయకపోవడం అక్కడి నుంచి రైతులు ఆ పంటలు తీసుకువస్తున్నారు.
- పక్క రాష్ట్రాల నుంచి పసుపు,మొక్కజొన్న తక్కువ ధరకే వస్తున్నాయన్న అధికారులు.
- కరోనా సందర్భంలోనూ రాష్ట్రానికి చెందిన రైతుల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేస్తుంటే, పక్క రాష్ట్రాల నుంచి పసుపు, మొక్కజొన్న వస్తే ఇక్కడి రైతులకు నష్టం కదా? అన్న ప్రస్తావన. అందువల్ల వాటిని నివారించాలన్న దానిపై చర్చ.

## రైతు భరోసా సోషల్ ఆడిటింగ్

- ఈనెల 30వ తేదీన రైతు భరోసా కేంద్రాల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నామన్న అధికారులు.
- ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడి.
- రైతు భరోసా పథకంలో మిగిలిపోయిన వారెవరైనా ఉంటే 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి.
- ఆ మర్నాడు గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాల ప్రదర్శన.
- అందువల్ల మిగిలిపోయిన వారెవరైనా ఉంటే, వారూ దరఖాస్తు చేసుకునేలా ప్రచారం చేయాలని సూచన.
- ఖరీఫ్ సీజన్‌లో రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు మండల వ్యవసాయ అధికారులు ఇచ్చే పాస్‌లు అనుమతించాలని అధికారులకు సూచించిన సీఎం.

## మార్కెట్లు:

- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తెరుచుకుంటున్న దుకాణాల వద్ద భౌతిక దూరం పాటించేలా చూడాలని ఆదేశాలు
- మాస్కులు ధరించేలా అవగాహన  కలిగించాలన్న సీఎం
- ఇప్పటికి 6 కోట్లకు పైగా మాస్క్‌లు పంపిణీచేసిన ప్రభుత్వం
- ప్రతిరోజూ 42 లక్షల మాస్క్‌ల తయారీ

## ఫిషింగ్ హార్బర్లు

- రాష్ట్రంలో అదనంగా మరో ఫిషింగ్ హార్బర్, మరో 2 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు
- విజయనగరం జిల్లాలో ఒక ఫిషింగ్ హార్బర్‌కు సీఎం అనుమతి
- దీంతో 9కి చేరనున్న ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం
- దీంతో పాటు విశాఖపట్నం జిల్లాలోని భీమిలి, నక్కపల్లిలో మరో 2 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు సీఎం ఆదేశాలు
- దీంతో 3కు పెరిగిన కొత్త ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు.